GHOST STORY

# కంకాళ నృత్యం

దయ్యాలు, భూతాలు, జీవించి ఉండగా తాము సంపాదించిన ఆస్తిపాస్తులతో పాటు తమ ఎముకల మీద కూడా మమకారాన్ని కలిగిఉంటాయి. భూతాలు సాధారణంగా మరణానికి ముందున్న మానవరూపంలో దర్శనమిస్తుంటాయి. చాలా అరుదుగా అవి అస్తిపంజరాల రూపంలో కూడా కనిపిస్తాయి.

అక్టోబర్ 1285వ సంవత్సరం...

బేడర్ ప్రాంతంలోని జెడ్‌బెర్గ్ నగరం.

కళ్ళు మిరమిట్లుగొలిపే అలంకరణలు, దీపకాంతులతో మెరిసిపోతున్నది. రమణీయమైన దుస్తులు ధరించిన యువతీయువకులు ఆనందోత్సాహాలతో తిరుగుతున్నారు. ఎక్కడ చూసినా పండుగ వాతావరణం కనిపిస్తున్నది.

ఈవేడుకలన్నీ కింగ్ అలెగ్జాండర్ III ద్వితీయ వివాహం సందర్భంగా జరుగుతున్నాయి. దేశదేశాల నుండి అతిథులు ఈ వివాహవేడుకలకు వచ్చారు. రాజ సేవకులు వారికి కావలసిన సదుపాయాలన్నీ సమకూరుస్తున్నారు. రకరకాల ఆభరణాలు ధరించి, పెండ్లి దుస్తులతో అలెగ్జాండర్, అతడి నూతన వధువు 'యోలాడే' వివాహవేదిక వద్దకు వచ్చారు. క్రీస్తు మతాచారం ప్రకారం వారి వివాహం జరిపించాడు. తరువాత అతిథులందరికీ అద్భుతమైన విందు ఏర్పాటు చెయ్యబడింది. రుచికరమైన వివిధరకాల నాన్‌వెజిటేరియన్ వంటకాలు, అతిథులను మత్తులో ముంచి స్వర్గాన్ని చూపించగల రకరకాల వైన్స్ అందరికీ వడ్డించబడ్డాయి. విందుకు హాజరయిన వారంతా ముఖాల్లో సంతృప్తి, ఆనందం వెల్లివిరిసాయి. ఇంత వైభవంగా ఈ మధ్యకాలంలో ఏ వివాహము జరగలేదనే పొగడ్తలు ఎక్కడ చూసినా వినిపించాయి. విందు ముగిసిన తరువాత, సంగీత విద్వాంసులు హాయినిగొలిపే రాగాలను ఆలపించసాగారు. అతిథులు చాలామంది సంగీత రసాస్వాదనలో మునిగిపోయారు. వివాహానికి ప్రత్యేకంగా ఆహ్వానించబడిన డాన్సర్స్ సంగీతానికనుగుణంగా డాన్స్ మొదలు పెట్టారు. వారిని చూసి కొన్ని జంటలు కూడా డాన్స్ మొదలు పెట్టాయి.

యార్క్‌షైర్‌కు చెందిన ఒక ధనికుడి భార్య 'వెల్లిండా' తన్మయత్వంతో నృత్యాలను ఆలకిస్తున్నది. వాయిద్యాలు సృష్టిస్తున్న మధురనాదాలు ఆమె తనువును పులకింపజేస్తున్నాయి. ఆమె తదేకంగా సంగీతాన్ని కనుగుణంగా డాన్సర్స్ వేస్తున్న స్టెప్స్‌ను గమనిస్తున్నది. వైన్ బాటిల్స్ అమర్చిన చోటుకు దగ్గర్లో ఒక స్త్రీ డాన్సర్స్‌తోపాటు నైపుణ్యంగా నృత్యం చేస్తున్నది. దూరం నుండి చూస్తున్న 'వెల్లిండా'కు ఆ స్త్రీ రూపురేఖల్లో ఏదో తేడా ఉన్నట్లుగా అనిపించింది. తన అనుమానాన్ని నిర్ధారించుకోవడానికి ఆమె కొన్ని అడుగులు ముందుకు వేసింది. అతిథులున్న హాలు దీపకాంతులతో పట్ట పగలులాగా ఉండి అందరూ స్పష్టంగా కనిపిస్తున్నారు. తన కళ్ళ ముందు కనిపించిన దృశ్యాన్ని



— మహోవాది హనుమంతరాయలు

చూసి వెల్లిండా భయకంపితురాలై గజగజ వణికి పోయింది. 'కేవ్' మన్న కేకతో ఆ హాలు ప్రతి ధ్వనించింది.

అతిథులంతా సంగీతం మత్తులోంచి బయట పడి అయోమయంగా చూడసాగారు. డాన్సర్స్, డాన్స్ ఆపేశారు. కాని వీటన్నిటితో సంబంధం లేకుండా, ఆడదుస్తుల్లో ఉన్న ఒక అస్థిపంజరం నృత్యం కొనసాగిస్తూనే ఉంది. ఈ అస్థిపంజరాన్ని చూసే 'వెల్లిండా' మొదట్లో నృత్యం చేస్తున్న స్త్రీగా భ్రమపడింది. తమకు తెలియకుండానే తమ మధ్య జరుగుతున్న విచిత్ర సంఘటనకు భయప నికి గట్టిగా అదిలించాడు. కాని అది ఒక్క అడుగు కూడా ముందుకు వేయక మొరాయించింది. కింగ్‌లో సహనం నశించింది. ఆవేశంతో అతడు గుర్రాన్ని కొరడాతో కొట్టసాగాడు. ఆ దెబ్బలకు తట్టుకోలేక గుర్రం అస్తవ్యస్తంగా పరుగెత్తి, పక్కనే ఉన్న లోయలోకి దూకేసింది. రాజ పరివారం లోయలోకి దిగి చూసేసరికి, ఎముకల కుప్పగా మారిన కింగ్ అలెగ్జాండర్ మృతదేహం కనిపించింది. కింగ్‌కు రెండుసార్లు తారసపడి, అతడి మరణానికి కారణమైన అస్థిపంజరాన్ని అతడి మొదటి భార్యగా అందరూ భావించారు.

డిన అతిథులు హాలు విడిచి చెల్లాచెదురుగా పారిపోసాగారు. వాద్యకారులు, డాన్సర్స్ కూడా వారిని అనుసరించారు.

కింగ్, అతడి నూతన వధువు 'యోలాడే' భయంతో భూమికి అతుక్కుపోయినట్లుగా అయిపోయారు. పారిపోవాలనే తలంపు వారికి కలిగినా, పాదాలు సహకరించటంలేదు. అస్థిపంజరం ధరించిన కిరీటం మహారాణిదిగా గుర్తించింది 'యోలాడే'. దాంతో అస్థిపంజరం ఎవరో ఆమె ఊహించగలిగింది. కాని అస్థిపంజరం ఎవరి పట్ల ఆసక్తి చూపించలేదు. దాని లక్ష్యం ఒక్కటే. వేగంగా అది ముందుకు వచ్చి, కింగ్ ముఖాన్ని బలంగా ఢీకొట్టింది. భయంతో కింగ్ అలెగ్జాండర్ గావు కేకలు పెట్టాడు. కాని అస్థిపంజరం శాంతించక పదే పదే అతడి తలమీద, బుగ్గల మీద ఢీకొట్టి గాయపరిచింది. బాధతో, భయంతో కింగ్ వేసిన ఆర్తనాదాలు ఆ హాలంతా ప్రతి ధ్వనించాయి. కింగ్ అంగరక్షకులు అతడ్ని కాపాడటానికి పరుగెత్తుకుంటూ వచ్చారు. వాళ్ళు కింగ్ చుట్టు రక్షణవలయం ఏర్పరచేలోపల అస్థిపంజరం గాలిలో మాయమైంది. పెండ్లి వేడుకలు, భయోత్పాతంలో, తొక్కిసలాటలో అర్థాంతరంగా ఆగిపోయాయి.

ఈ సంఘటన జరిగిన ఐదు నెలల తరువాత...

అది 1286వ సంవత్సరం మార్చి నెల...

కింగ్ అలెగ్జాండర్ తన గుర్రం మీద కింగ్‌హార్న్ హిల్‌కు స్వారీ అయి వెళుతున్నాడు. అతడి వెంట అతడి పరివారం గుర్రాల మీద అనుసరిస్తున్నారు. సడన్‌గా అతడి గుర్రం దేన్నో చూసి విపరీతంగా భయపడింది. కింగ్ వెంట ఉన్న పరివారం వెంటనే గుర్రాన్ని సమీపించేసరికి, దాని ఎదురుగా నిలిచి ఉన్న అస్థిపంజరం కనిపించింది. వాళ్ళందరినీ చూసి అది వెంటనే మాయమైపోయింది. కింగ్ గుర్రాన్ని ముందుకు నడిపించటా

●

## మినీకథ భేషజం

తమ కాలనీ నుండి వెళుతున్న నలుగురు స్టూడెంట్స్ కుర్రాళ్ళను చూసి, వాళ్ళ దగ్గర తన ఇంగ్లీషు భాష ప్రావీణ్యం చూపెట్టాలని తహతహలాడుతూ ఇలా మొదలెట్టింది, ఓ ప్రౌఢ.

"ఇదిగో ఇటు చూడండి. మిమ్మల్నే ఓ! కాలేజీ స్టూడెంట్స్! అంది వయ్యారంగా.

ఆశగా, ఆశ్చర్యంతో ఆ నలుగురు కుర్రకారు ఆమెవంక, ఆ ఇంటికున్న టూలెట్ బోర్డువంక చూసారు.

అంతే—

ఆ ప్రౌఢ "ఇలా చూడండీ—

"ఓ... లేడీస్ అండ్ జంటిల్ మ్యాన్సా...

మావారు...

వర్కింగు ఇన్ గవర్నమెంటూ!...

నా కూతురు స్టడియింగు ఇన్ కాన్వెంటూ!

మా అబ్బాయి రోజు ఈటింగు ఒన్ పిప్పరమెంటూ!...

నేను ఈ కాలనీ లేడీస్‌కి కరస్పాండెంటూ!...

అవునూ మీరందరే డిపార్టమెంటూ?...

యూ వాంట్ మై టాయిలెట్టూ?" దీర్ఘం తీసిందా ప్రౌఢ.

ఈ అనుకోని గాలిదుమారానికి ఖంగుతిన్న ఆ కాలేజీ స్టూడెంట్స్ మరుక్షణం తేరుకుని ఇలా అన్నారు.

"అక్కగారు, మీ భాషా ధోరణికి, మీ వాక్చాతుర్యానికి, చకితులమై పరభాషా ఫీడనతో వంచితులమైన వసుంధర పురవాసులం తెలుగుభాష వారసులం.

దయచేసి మీరు చెప్పదలచింది మీ అమ్మ భాషలో చెప్పండి." కుర్రాళ్ళవంక కోపంగా, చూసిందా ప్రౌఢ.

"అదేనండి అక్కగారు, మీ మాతృభాషలో మాట్లాడండని మా ఉద్దేశ్యమంటూ" నమస్కరించారా కుర్రాళ్ళు.

— గుజ్జుల వెంకటకృష్ణారెడ్డి

## పూజాబేడీ X పామెల్లా



మాజీ మోడల్, ప్రస్తుతం జర్నలిస్టుగా మారిన పామెల్లాబోర్డెస్ మొన్నా మధ్య బొంబాయి వచ్చినప్పుడు 'విషకన్య' పూజాబేడీని ఫోటోసెషన్ ఇమ్మని అడిగిందట! అయితే 'జో జీతా వహీ సికిందర్' తదితర చిత్రాల్లో బిజీగావున్న పూజాబేడీ ఫోటోసెషన్‌కు వెళ్ళలేక పోయింది! దాంతో పూజా గురించి చెడుగా రాస్తానని పామెల్లాబోర్డెస్ బెదిరించింది. అసలే తలబిరుసెక్కువైన పూజాబేడీ 'నీ యిష్టం వచ్చినట్లు రాసుకో' అనేసరికి ఏం చేయాలో తెలీక బిక్కమొహం వేసిందట పామెల్లాబోర్డెస్.